
## ఖాతాదారులకు అత్యున్నత
# సేవలు అందిస్తుంది




2




# నవభూమి
## నల్లగొండ
అనుబంధం

25 మార్చి ,2025 మంగళవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# పొట్టదశలో ఎండుముఖం

**తుంగతుర్తి నవభూమి:**-నియోజక వర్గంలో కరువుచాయలు అలుముకున్నాయి. చెరువులు, కుంటలు, బోర్లు వట్టి పోతున్నాయి. వేల రూపాయలు అప్పులు తెచ్చి గతంలో మాదిరిగా ఎస్సారెస్పీ కాల్వల ద్వారా సాగునీరు అందుతుందనే ఆశతో అన్నదాతలు 90 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ప్రస్తుతం పొట్టదశలో ఉన్న వరి పొలాలకు సాగునీరు అందక 30 శాతం ఎండిపోగా రైతులు పశువులు, మేకలు, గొర్రెలను మేపుతున్న దుస్థితి నెలకొంది. 2012 పరిస్థితులు పునరావృతం సమైక్య రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మళ్లీ పునరావృతం అవుతుండటంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. భూగర్భ జలాలు వేగంగా అడుగంటుతున్నాయి. రెండు నెలలు అయితే పంట చేతికి అందుతుందనగా కరువు పరిస్థితులు రైతులను కలవర పెడుతున్నాయి. కనీసం పెట్టుబడి కూడా రాని దుస్థితి ఏర్పడింది. ఎస్సారెస్పీ ఆయకట్టు రైతుల పరిస్థితి మరీ దారుణంగా మారింది. నియోజక వర్గంలోని దాదాపు 300లకు పైగా చెరువులు నీళ్లు లేక ఎండుముఖం పట్టాయి. నిండుగా పోసే బోర్లు ఆగి ఆగి పోస్తున్నాయి. 200 ఫీట్లు లోతు బోర్లు వేసినా చుక్క నీరు రావడం లేదు. ఇక పంట పొలాలు బీడు భూములుగా మారుతున్నాయి.నాన్ ఆయకట్టులోనూ అవస్థలు నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో సైతం భూగర్భ జలాలు అడుగంటి బోర్లు, బావులు వట్టి పోతున్నాయి. పంటలు కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు. తిరుమలగిరి మండలంలో చాలా చోట్ల రైతులు అప్పులు చేసి వ్యవసాయ బావుల్లో పూడికలు తీస్తున్నారు. పొట్ట దశలో ఉన్న పొలాలను కాపాడుకునేందుకు బోర్లు వేయించినా ఫలితం ఉండక అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు.పంటంతా పశు వుల పాలు ఎండిన వరి చేనులో బర్లను మేపుతున్న ఈ రైతు పేరు మంద్ర సింహాద్రి. ఊరు శాలిగౌరారం మండలం బైరవునిబండ. నాలుగెకరాలు భూమి ఉండగా, నీళ్లు సరిపోతయో లేవోనని ఎకరన్నరలోనే రెండు బోర్ల ఆధారంగా వరి సాగు చేశాడు. పంట చేతికి వచ్చే దశలో బోర్లు ఎండిపోవడంతో పంటను కాపాడుకునేందుకు మరో రెండు బోర్లు వేయించాడు. అయినా నీళ్లు పడక పంటంతా ఎండిపోయింది. చేసేదిలేక పొలంలో బర్లను మేపుతున్నాడు. కండ్ల ముందు ఎండిపోతున్న పంటను కాపాడుకునేందుకు ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయిందని సింహాద్రి ఆవేదన వ్యక్తం చేశారు.-శాలిగౌరారంపంట చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు ఏడు ఎకరాల్లో వరిసాగు చేసిన. ఇప్పటి వరకు 2.5 లక్షల రూపాయలు పెట్టిబడి పెట్టిన. గత సంవత్సరం బోరు కూడ వేసిన. అయినా నీళ్లు లేక వరి పంట ఎండుముఖం పడుతున్నది. చేసేది లేక పైపుల ద్వారా వరుస తడులు వేస్తున్నా. మూడు నాలుగు రోజులకు ఒక మడి తడుస్తుంది. వారం క్రితం 30 వేలు పెట్టి బోర్లు కడిగించిన అయినా ఫలితం లేదు. పంట చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం సంతోషంగా చేసినం. ఇలాంటి పరిస్థితులు వస్తాయని ఊహించ లేదు.బోయిని కొమరమల్లు, రైతు, తిరుమలగిరి ఆరుతడి పంట కూడా ఎండుతున్నది నాకున్న 8 ఎకరాల్లో 4 ఎకరాలు పత్తి వేసిన. యాసంగి నీటి సమస్య ఉంటదేమో మిగతా నాలుగు ఎకరాల్లో వరికి బదులు మొక్కజొన్న వేసిన. అయినా నీళ్లు అందక మొక్కజొన్న చేను ఎండుతున్నది. పంట కాపాడు కోవడానికి వేల రూపాయలు పెట్టి బావిలో పూడిక తీయిస్తున్నా. అయినా పంట చేతికి అందుతనే నమ్మకం లేదు. ఏం చేయాలో అర్థం కావడం లేదు.గోపాల్, రైతు, తుమ్మలకుంట తండా, తిరుమలగిరి 3 నుంచి 16 మీటర్లకు పడిపోయిన భూగర్భ జలాలు తిరుమలగిరి మండలంలో అత్యం త వేగంగా పడిపోతున్న భూగర్భ జలాలు. కాల్వలకు జలాలు రాక, చెరువులు, కుంటలు ఎండిపోయి భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్నాయి. తిరుమలగిరి మండలంలో గత సంవత్సరం 3.69 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు ప్రస్తుతం 16.71 మీటర్లకు పడిపోయాయి. నీళ్లు లేక పంటల ఎండిపోతుండడంతో రైతులు రైతులు మూడు నాలుగు రోజులకు ఒక్కసారి వరుస తడులు పెట్టి పంటలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాజానాయక్ తండా, నందపురం గ్రామ ఆవాసం రామునిబండ తండా రైతులు వ్యవసాయ బావుల్లో పూడికతీతలు చేపట్టారు.పంటను కాపాడుకోవడానికి ట్యాంకర్‌తో నీళ్లు మోత్కూరు : భూగర్భ జలాలు అడుగంటి చేతికి వచ్చిన వరి పంట కండ్ల ముందే ఎండిపోతుండడంతో రైతులు తల్లడిల్లిపోతున్నారు. కొద్దోగొప్పో సాగు చేసిన వరినిగకాపాడు కోవడం కోసం రైతులు నీటి ట్యాంకర్‌తో పొలాన్ని తడుపుతున్నారు. మోత్కూరు మండలంలోని ముశిపట్లకు చెందిన రైతు కెమిడి ముత్యాలు నిత్యం ట్రాక్టర్ ట్యాంకర్‌తో నీటిని తెచ్చి పొలాన్ని కాపాడుతున్నాడు. అతను మూడు ఎకరాల్లో వరి సాగు చేయగా, పంట చేతికి వచ్చే దశలో నీళ్లు అందడం లేదని వాపోయాడు. ఎండి పోతున్న పంటను కాపాడుకోవడం కోసం రోజుకు 15 ట్యాంకర్లతో నీళ్లను తెచ్చి పోస్తున్నట్లు తెలిపాడు. మూడు ట్యాంకర్లతో 10 గుంటల వరి పొలం తడుస్తుందని, డబ్బులు ఖర్చు అయినా చేతిలో మిగిలేది ఏమీ ఉండదని ఆవేదన వ్యక్తం చేశాడు.నిమ్మ తోటకూ నీళ్లు లేవు శాలిగౌరారం : వరి పొలాలతోపాటు నిమ్మతోటకు కూడా నీళ్లు లేవు. మార్చిలోనే భూగర్భజలాలు ఎన్నడూ లేనంతగా అడుగంటిపోవడంతో బోర్లు ఆగిఆగి పోస్తున్నాయి. రైతులు నిమ్మతోటలను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. నెలకు రూ.15వేలు అద్దె చెల్లించి ట్యాంకర్‌తో నీళ్లు పోయించి బతికించుకుంటున్నారు. శాలిగౌరారం మండలం తక్కెళ్లపహాడ్ గ్రామ పంచాయతీ



పరిధిలోని వద్దింపాముల గ్రామానికి చెందిన రైతు భీమనబోయిన పోతయ్య రెండున్నర ఎకరాల భూమిలో 12 ఏండ్లుగా నిమ్మతోటను సాగు చేస్తున్నాడు. రెండు బోర్ల ద్వారా సరిపడా నీరందినప్పటికీ మునుపెన్నడూ లేనంతగా ప్రస్తుతం రెండు బోర్లు అడుగంటిపోయాయి.కండ్ల ముందే నిమ్మ చెట్లు వాడిపోతుంటే తట్టుకోలేని పోతయ్య నెలకు రూ.15వేలు అద్దె చెల్లించి ట్యాంకర్‌ను తీసుకున్నాడు. తనకున్న ట్రాక్టర్ సహాయంతో ట్యాంకర్ ద్వారా బంధువుల వ్యవసాయ బోరు రెండు కిలోమీటర్ల దూరం నుంచి నీటిని తీసుకొచ్చి నిమ్మచెట్లకు నీటిని పెడుతున్నాడు. తీరుస్తున్నాడు. ఒక్క ట్యాంకర్ నీళ్లు 6నుంచి 7చెట్లకు మాత్రమే సరిపోతున్నాయని రైతు ఆవేదనతో చెప్పుకొచ్చాడు. మొత్తం 160చెట్లకు గానూ ఒక్క తడి తిరిగే సరికి వారం రోజులు పడుతుందని తెలిపాడు. మండలంలో మొత్తం 12ఎకరాల్లో నిమ్మ, బత్తాయి తోటలను రైతులు సాగు చేశారు.4 ఎకరాలకు 30 గుంటలే మిగిలింది.నాలుగు ఎకరాలు వరిసాగు చేస్తే అంతా ఎండిపోయి 30 గుంటలు మాత్రమే కష్టకష్టంగా వరుస తడులతో పారుతున్నది. 2 లక్షల వరకు పెట్టిబడి పెట్టి మూడు బోర్లు వేసినా చుక్కనీరు రాలేదు. గతంలో ఎస్సాఎస్పీ కాల్వల ద్వారా పైపులు వేసుకొని పంటలు పండించుకునే వాళ్లం. ఉన్న బోర్లు కూడా నిండుగా నీళ్లు అందించేవి. ప్రస్తుతం బోర్లు ఎండిపోయి నీళ్లు లేక వేసిన వరి పంట ఎండుతున్నది. ఈ ప్రభుత్వం రైతులను పట్టించుకుంట లేదు .శ్రీను ముదిరాజ్, చింతకుంట తండా, తిరుమలగిరి నాలుగు ఎకరాలు ఎండిపోయింది నేను యాసంగిలో 8 ఎకరాలు వరిసాగు చేసిన. ప్రస్తుతం 4 ఎకరాలు ఎండిపోయింది. పశువులకు మేతగా మారింది. ఉన్న నాలుగు ఎకరాలైన కాపాడుకోవాలని 3 బోర్లు వేసినా చుక్కనీరు రాలేదు. 20 వేలు పెట్టి బోరు శుభ్రం చేయించినా ఉపయోగం లేదు. 3 లక్షల వరకు పెట్టుబడి పెట్టినా కనీసం పెట్టుబడి కూడా రాని దుస్థితి నెలకొంది. ఉన్న కొద్దిపాటి వరిపొలానికి 4 రోజులకు ఒక మడి చొప్పున వరుస తడులు పెడుతున్నా కరెంట్ సక్రమంగా రాక పోవడంతో చివరి మడి వరకు నీరు అందడం లేదు. ఇంకా 20 రోజులు నీరు అందాలి. కానీ అలాంటి పరిస్థితులు లేవు. ఈ ప్రభుత్వం వచ్చి కరువు తెచ్చింది. ఎస్సారెస్పీ కాల్వల్లో నీళ్లు ఉంటే భూగర్భ జలాలు పెరిగేవి. కేసీఆర్ హయాంలో రైతులకు ఏ బాధలు లేవు.బొడ్డు సైదులు, మామిడాల, తిరుమలగిరి చుక్క నీరు లేక.. దీనావస్థ తుంగతుర్తి : మండల వ్యాప్తంగా నీళ్లు లేక వరి పొలాలు ఎండిపోతున్నాయి. పొట్ట దశలో ఎండిపోతుండడంతో అన్నదాతలు కంటతడి పెడుతున్నారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన వరి పైరు ఎండిపోవడంతో చేసేదేమీ లేక బర్లు, గొర్రెలను మేపుతున్నారు. మిగిలిన కాస్త పంటలకైనా ఎస్సారెస్సీ కెనాల్ కాల్వల ద్వారా కాళేశ్వరం జలాలను అందించి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.నీళ్లు వస్తాయని ఆశతో సాగు చేశాం ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీళ్లు వస్తాయని ఆశతో ఐదెకరాల్లో వరి సాగు చేసిన. లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టిన. ప్రభుత్వం నీళ్లు అందించలేకపోవడంతో ఇప్పటికే సగం పంట ఎండిపోయి పశువులకు మేతైంది. మిగిలిన పంటకైనా నీళ్లు అందించి ఆదుకోవాలి. లేకపోతే మాకు ఆత్మహత్యలే శరణ్యం.పోలేటి మల్లయ్య రైతు తుంగతుర్తి రెగ్యులర్‌గా ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వాలి ప్రస్తుతం వరి పొలాలు పొట్ట దశలో ఉండడంతో నీళ్లు చాలా అవసరం. ఎస్సారెస్పీ కాల్వకు వారబందీ విధానంలో నీటిని విడుదల చేయడంతో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున పొలాలకు నీళ్లు అందడం లేదు. 15రోజులపాటు వరుసగా సాగునీటిని అందిస్తేనే పంటలు చేతికొస్తాయి. ఇచ్చిన షెడ్యూల్ కూడా సవరించి ఏప్రిల్ చివరి వరకు సాగునీరు అందించాలి.

## పురపాలిక దుకాణ సముదాయాల అద్దె బకాయిలు, ఆస్తిపన్ను వసూలు చేయాలి

### ఎంసిపిఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 24:-** మిర్యాలగూడ పట్టణంలోని ఎన్టీఆర్ పురపాలక దుకాణ సముదాయాల అద్దె బకాయిలు, ఆస్తిపన్ను వసూలు చేయాలని, మొదటి అంతస్తు దుకాణాలు వేలం వేసి నిరుద్యోగులకు అప్పగించాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు. స్థానిక సబ్ కలెక్టరేట్ ఎదుట ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేటు నివాసాల ఆస్తి పన్నుల విషయంలో పురపాలక అధికారులు శ్రద్ధ చూపిస్తున్నారని పురపాలికకు చెందిన దుకాణాల అద్దెలు, ఆస్తిపన్ను కోట్లల్లో బకాయిలు ఉందని, వీటిని వసూలు చేయకపోవడం సరికాదన్నారు. పదేళ్ల క్రితం నిర్మాణం పూర్తయిన దుకాణ సముదాయం మొదటి అంతస్తు 99 దుకాణాలను అద్దెకివ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో కోట్లలో పురపాలక ఆదాయం నష్టపోతుందన్నారు. ప్రస్తుతం అదనపు కలెక్టర్ స్థాయి అధికారి ప్రత్యేక అధికారిగా ఉన్నందున వెంటనే నిర్ణయం తీసుకొని మొదటి అంతస్తు దుకాణాలు అద్దెలకు ఇవ్వాలన్నారు. పురపాలక దుకాణం పాత దుకాణాలను వేలం నిర్వహించి ఆదాయం సమకూర్చుకోవాలన్నారు. ఆయన వెంట పోతుగంటి కాశి, శ్రీనివాస్ రాజేష్ లు ఉన్నారు

## నూతన ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 24:-** ఎంఎల్ఏ కోటాలో ఎంఎల్సిగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో మిర్యాలగూడ జర్నలిస్టులు కలిసారు, శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని పదవులు అలంకరించాలని మిర్యాలగూడ సమస్యలతో పాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, ఎండి. అస్లాం, జి.వెంకన్న, కె. నాగయ్య. ఖాజా నాజిముద్దీన్, ఎండి.అయూబ్, అశోక్, రమేష్, మంద సైదులు, పి. యాదగిరి, జి. మహేష్, టీ. రాజారాంలున్నారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు

**కోదాడ మార్చి24(నవభూమి ప్రతినిది)** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతి కలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బషీర్అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. హిందూ ముస్లింలు ఐకమత్యతో ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో మేకపోతుల సత్యనారాయణ గౌడ్, కాజా,గౌని శ్రీనివాస్ గౌడ్, ఒంటి పులి శ్రీను, అలవాల వెంకటే్, కృష్ణయ్య, రాజన్న, లిక్కీ మోహన్ రావు పాల్గొన్నారు.



### అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి

## ఉత్సవాల్లో భాగంగా సన్మాన కార్యక్రమం

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి సమక్షంలో
- బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో









**గరిడేపల్లి నవభూమి** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా గతంలో వాజ్పేయి గారిని చూసిన, కలిసినటువంటి వారు గరిడేపల్లి మండలం (గడ్డిపల్లి బిజెపి మాజీ సర్పంచ్ 23 సంవచరాలు మరియు జాతీయ కౌన్సిల్ మెంబరు- మర్రికుంట గ్రామం కీ"శే రామినేని ప్రభాకర్)గారి ఘాట్ మరియు గడ్డిపల్లి , మర్రికుంటలలో విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి సతీమణి నాగమణి, వారి తమ్ముడు రామినేని బూలోక్ రావు, రామినేని కృష్ణయ్య మర్యోక కృష్ణయ్య తండ్రి అంతయ్య , రామినేని అశోక్ , కుక్కడపు లక్ష్మయ్య ,సముద్రాల శ్రీరాములు ,పల్లి జగన్నాధం మరి కొందరు నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి, వారు వాజ్పేయి గారితో వారు పొందిన సంతోషమైన అనుభవాల గురించి చర్చిస్తూ హర్షం వ్యక్తం చేసిన బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు లిచల్ల శ్రీలతరెడ్డి అదేవిదంగా రామినేని ప్రభాకర్ రావు పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసుకొని కొనియాడారు...ఇట్టి కార్యక్రమంలో గరిడేపల్లి మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, జిల్లా ఓబీసీ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పొలిశెట్టి అంజయ్య రామినేని కృష్ణయ్య, వాలీబాల్ కోచర్ సుదాకరు రెడ్డి ,సముద్రాల శ్రీరాములు చిత్తలూరిసోమయ్య ,యడవెల్లి బాటసారి ,జనిగల శ్రీనివాస్, తాళ్ల నరేష్, వినయ్, పల్లి జగన్నాధం, తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు అత్యున్నత సేవలు అందిస్తుంది

- 530 కోట్ల వ్యాపారమే లక్ష్యం
- పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 24** రానున్న 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 530 కోట్ల వ్యాపారమే లక్ష్యంగా పోచంపల్లి అర్బన్ బ్యాంకును బ్యాంక్ ముందుకు తీసుకెళ్తానని చైర్మన్ తడక రమేష్ తెలిపారు. పురపాలక కేంద్రంలో ఆదివారం డైహౌస్లో ఏర్పాటుచేసిన పోచంపల్లి అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. 14 శాఖలతో ఉమ్మడి నల్గొండ రంగారెడ్డి జిల్లాలలో ఖాతాదారులకు అత్యున్నత సేవలు అందిస్తుంది అర్బన్ బ్యాంక్ ముందుకెళ్తుందని ఆయన తెలిపారు. కాగా నేడు బ్యాంకు చేస్తున్న సేవలను గుర్తించి రిజర్వ్ బ్యాంక్ మరో ఎనిమిది శాఖలను మంజూరు చేసిందని ఆయన తెలిపారు దీంతో మొత్తం అర్బన్ బ్యాంక్ 22 శాఖలుగా తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తున్నామని ఆయన తెలిపారు. కాగా గడిచిన ఆర్థిక సంవత్సరంలో అర్బన్ బ్యాంక్ 24 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు వాటా దనం 6.83 కోట్లు ఉండగా 25 నాటికి 8.5 కోట్లకు చేరుకున్నాయని ఆయన తెలిపారు. 24 నాటికి బ్యాంకు 203.35 అప్పులు 25 నాటికి 230.84 కు చేరుకున్నాయని వారు తెలిపారు. కాగా రానున్న రోజుల్లో నూతన శాఖలన్నిటిని ప్రారంభించి పూర్తిస్థాయి వ్యాపార లావాదేవీలు నిర్వహించడానికి సంసిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. కాగా నేడు బ్యాంక్ ఖాతాదారులకు అత్యున్నత స్థాయి సేవలు అందిస్తూ జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులను కైవసం చేసుకుని తెలంగాణ టాప్ టెన్ లో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ ఉండడం గర్వించదగ్గ విషయమని ఆయన తెలిపారు. త్వరలోనే నూతనంగా నిర్మించిన ముఖ్య కార్యాలయ భవనాన్ని ప్రముఖుల చేత ప్రారంభించడానికి సంసిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. ఖాతాదారులకు నమ్మకం నాణ్యమైన సేవలు అందిస్తూ అభివృద్ధి దిశగా బ్యాంకు ముందుకు వెళ్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సీఈవో సీత శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాతాదారులు సైబర్ మోసగాళ్ల పట్ల జాగృతమై ఉండాలని ఆయన ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం ,ఏలే హరిశంకర్ ,సురపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి బిట్టు భాస్కర్, మక్తల నరసింహ, నాయకులు సీతా హరినాథ్, సిద్ధగోని రంగయ్య, కుడికాల బాల నరసింహ, సత్యనారాయణ, బండి యాదగిరి, సీనియర్ మేనేజర్లు రాచకొండ మధుసూదన్ మేనేజర్ రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# రైతులు, గ్రామస్థులకు ఉపయోగ పడని రైల్వే అండర్ పాస్





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 24:-** మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంకు తండా శివారులో రైల్వే స్టేషన్ సమీపంలో రైతులు, ప్రజల రాకపోకల కోసం రైల్వే బోర్డు నిర్మించిన ఐలపురం గేట్ అండర్ పాస్ నిరుపయోగంగా మారింది. అండర్‌ల పాస్ నుండి ఐలాపురం, పెద్ద దేవులపల్లి, కంపసాగర్, గజలపురం, అభంగాపురం గ్రామాలకు మిర్యాలగూడ పట్టణం, నందిపాడు, వాటర్ ట్యాంకు తండా నుండి ప్రజలు బైక్లు, ట్రాక్టర్లు, కార్లలో వస్తుపోతుంటారు. వర్షాకాలం, నాగార్జునసాగర్ ఎడమ కాల్వ నీరుప్రవహించినంత కాలం నీరంతా అండర్ పాస్ లో చేరి వ్యవసాయ ట్రాక్టర్లు వెళ్లలేని పరిస్థితి ఏర్పడి, రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారు. మనుషులు నడిచే పరిస్థితి లేదు. కొందరు కాల్వ కట్ట పడమట వైపు వెళ్తూ ప్రమాధాలకు గురయ్యారు. ఇక రాత్రి సమయంలో ఎలా ఉంటుందో ఆలోచించాలని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. రైల్వే అధికారులు స్పందించి పరిష్కారం చూపగలరని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# ప్రజావాణిలో 6 ఫిర్యాదులు



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 24:-** మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సుమారు ఆరు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.శ్రీనివాస్ శర్మ తెలిపారు. అనంతరం ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజావాణిలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్కె నసీమ మెహరిన్, పంచాయతీ రాజ్, నీటిపారుదల, ఆర్డబ్లుఎస్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ డిఇఇలు వెంకటేశ్వరరావు, ఎంబి బేగ్, పాపారావు, ఎండి. అహ్మదుల్లా, మోతిలాల్, ఎఇఇ మానస, విద్యుత్ సబ్ ఇంజనీర్ జి.నవీన్, మునిసిపల్ జెఎ శంకర్ లు పాల్గొన్నారు.

# మద్యం సేవిస్తున్న భర్తను భార్య నిలదీయటంతో ఇల్లు విడిచి వెళ్లిన భర్త



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 24:-** నిత్యం మద్యం తాగుతున్నావంటూ భర్తను భార్య మందలించడంతో అతను ఇల్లు విడిచి వెళ్లిపోయిన సంఘటన సోమవారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురంలో జరిగింది. రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం అవంతిపురం గ్రామానికి చెందిన పర్వతం రమణను భార్య యశోద ఈనెల 18న మద్యం తాగి ఇంటికి వచ్చిన భర్తను భార్య నిలదీసింది. దీంతో అదే రోజు అర్ధరాత్రి రమణ చెప్పా పెట్టకుండా ఇంటి నుండి మాయమయిపోయాడు. బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో సోమవారం యశోద రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకుని అతన్ని వెతికే పనిలో పోలీసులున్నారు. అతని ఆచూకీ తెలిసినవారు రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ లక్ష్మయ్య కోరారు.

# ఘనంగా సంకెళ్ల మైసమ్మ బోనాల మహోత్సవం

- ఆధ్యాత్మిక భావాలు మన సంప్రదాయాలను నిలబెడతాయన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి
- ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి
- బోనాల మహోత్సవంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 24** మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఆదివారం గ్రామ వనదేవతగా కొలువబడుతున్న శ్రీశ్రీశ్రీ సంకెళ్ళ మైసమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున వీర బోనంకార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం మహిళలు అమ్మవారికి బోనాల సమర్పణ చేశారు, ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం పోసి తమమొక్కులను తీర్చుకున్నారు. అనంతరం సాయంత్రం వేళ ఏర్పాటు చేసిన సాంస్కృతి ఉత్సవాలు అలరించాయి కార్యక్రమానికి జబర్దస్త్ కమెడియన్ చలాకి చంటి తో పాటు మాధవన్ ఈవెంట్స్ చేసిన నృత్యాలు ప్రజలను ఉర్రూతలూగించాయి.ప్రత్యేక పూజలు ప్రముఖులు సంకెళ్ల మైసమ్మ బోనాల మహోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తోపాటు మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి. మాజీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ బండి కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు ప్శా మల్లేష్ యాదవ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి మాజీ సర్పంచ్ ట్రింకుల్ కార్ వెంకటేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పానుగంటి లింగస్వామి, దేవాలయం నిర్వహణ కమిటీ నాయకులు పబ్బు యాదయ్య, చింతల రామకృష్ణ, సురివి బాలరాజు, బద్దం రాజేశ్వర్, శెట్టి శివాజీ, శెట్టి మల్లేష్, వంగిటి జంగారెడ్డి, భీమ గాని తదితరులు ఉన్నారు.





# ఆస్తిపన్ను వసూలు రోజుకో ట్విస్ట్

- మాజీ సర్పంచ్ గంగాధర్ ఇంటికి రెడ్ నోటీసు
- మినా ఇంజనీరింగ్ కాలేజీకీ సీలు
- కొనసాగుతున్న వసూళ్లు, సీళ్లు





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 24:-** మిర్యాలగూడ పట్టణంలో ఆస్తి పన్నుల వసూలు కార్యక్రమం రోజుకో మలుపు తిరుగుతుంది. మాజీ మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తండ్రి పేర ఉన్న ఇంటి నెంబర్ 6-319/ఎ రూ. 89,000లు బకాయి ఉన్నారని రెడ్ నోటీసు ఇచ్చేందుకు మునిసిపల్ సిబ్బంది వెళ్లగా తీసుకోవడానికి నిరాకరించడంతో ఇంటి గోడకు అతికించి వెళ్లారు. అదేవిధంగా గత రెండు నెలలుగా పాత బకాయి చెల్లించాలని మౌఖికంగా, రెడ్ నోటీసులు స్పందించని మినామహిళా ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఇంజనీరింగ్ కాలేజీ)కార్యాలయానికి మునిసిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి సమక్షంలో తాళాలు వేసి సీలు వేశారు. ఇన్స్టిట్యూట్ సుమారు రూ. 8,42,825లు బకాయి ఉన్నారు.





షాబునగర్ లో రూ. 89,200లు బకాయి ఉన్న షాపుకు రెడ్ నోటీసు ఇచ్చారు. టీఎన్జిఓస్ దుకాణ సముదాయానికి తాళాలు వేశారు. ఇదిలా ఉండగా విశ్వనాధ లాడ్జి యాజమాన్యం రూ. 2,44,962లు, డాక్టర్ భోకరే నాగేందర్ ఆసుపత్రి బకాయి రూ. 2,53,529లు చెల్లించారు. బిసి జెఏసి నేత మారం శ్రీనివాస్ ఆస్తి పన్ను మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ కు చెల్లించారు. అదేవిధంగా శివాని స్కూల్ రూ. 2,61,854లు చెలించారు. అదేవిధంగా అందరు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పాడాలని కోరారు.

# ఎంఎల్సీ శంకర్ నాయక్‌ను స్వాగతించి సన్మానించిన సబ్ కలెక్టర్



**మిర్యాలగూడ నవభూమి మార్చి 24:-** ఎంఎల్ఏ కోటాలో ఎంఎల్సిగా ఎన్నికైన కె.శంకర్ నాయక్ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటిను సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఎంఎల్సి కె.శంకర్ నాయక్ ను స్వాగతం పలికి పూల మొక్క, సంత్ సేవలాల్ చిత్ర పటం, శాలువాతో సన్మానించారు. వారితో పాటు డిఏఓ శ్రీనివాసశర్మ, తహాశీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్ లాల్, పుష్పలత, సురేష్, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, మండల వ్యవసాయ అధికారి సైదానాయక్, ఆర్ఐ రామకృష్ణ, సత్యనారాయణ, ఎంఇఓలు బాలాజీనాయక్, బాలునాయక్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దామరచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, జమాల్ సన్మానించారు.

# లారీ ఢీ కొని గాయపడిన ఇద్దరిలో ఒకరి మృతి



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 24:-** మిర్యాలగూడ పట్టణ శివారులో ఆదివారం రాత్రి చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన ఇరువురి లో ఒకరు మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతున్న సంఘటన జరిగింది. రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య కథనం మేరకు మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన దాసరి జానకిరాములు (50), బచ్చు శ్రీనులు ధాన్యం అమ్మేందుకు ట్రాక్టర్లో కీర్తి రైస్ మిల్లు వద్దకు చేరుకున్నారు. సీరియల్ లో బండి నిలిపి సమీపంలోని హోటల్ లో భోజనం ముగించుకుని రాత్రి సమయంలో తిరిగి బండి వద్దకు వెళ్లే క్రమంలో నార్కెట్ పల్లి - అద్దంకి హైవే దాటుతుండగా హైదరాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్తున్న లారీ బలంగా వెనుక నుండి వారిని ఢీకొట్టడంతో ఇరువురు తీవ్ర గాయాల పాలయ్యారు. సమీపంలోని రైతులు చికిత్స కోసం 108లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా జానకిరాములు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు దాసరి నాగ సైదులు ఇచ్చిన ఫిర్యాదుపై లారీని అతివేగంగా, అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ విజయవాడ మొగులూరుకు చెందిన రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, నవభూమి:-** గ్రామాల అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని పామనుగుండ్ల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నియోజకవర్గానికి అధిక నిధులు తెచ్చి దశలవారీగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుప్తా మంజుల మాధవరెడ్డి, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాశ్‌రావు, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మా, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బండారు కృష్ణ, గుండు పరమేశ్, పంచాయతీ కార్యదర్శి జయసుధ, నాయకులు కొరివి యాదగిరి కుంభం అనిల్‌రెడ్డి, కనుకుల ధర్మారెడ్డి, మిట్టపల్లి శివ, రెడ్డిపల్లి స్వామి, మర్రి రాజు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**చండూరు, నవభూమి:-** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని సీపీఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా లోకల్‌బాడీ ఎన్నికలు నిర్వహించపోవడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కారంకాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సీపీఎం పోరుబాటలో భాగంగా చండూరు మండల పరిధిలోని నేర్మటలోని పలు సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెర్మట గ్రామపంచాయతీ, బస్టాండ్ ముందు డ్రైనేజీ లేకపోవడంతో మురికి కాల్వలో ఈగలు, దోమలు ఉండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కొంతకాలంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలు వార్డుల్లో గతంలో సీసీ రోడ్లు వేసినప్పటికీ మురికి కాల్వల నిర్మాణం, పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు సరిగా రాక నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందన్నారు.గ్రామానికి చుట్టుపక్కల ప్రాంతాలైన పుల్లెంల, గొల్లగూడెం, బంగారిగడ్డ, లెంకలపల్లి, శేరి గూడెం, ఈ గ్రామాలకు లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అధికారులు గ్రామాలలో ఇప్పటికప్పుడు సమాచారం తీసుకోని ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, బల్లెం వెంకన్న,ఈరగట్ల నరసింహ, బొమ్మరగోని యాదయ్య, దాసరి రాములు, నారపాక నరసింహ, శంకర్, గ్రామ ప్రజలు బొమ్మరగోని




నాగరాజు,సతీష్,బుర్కల నవీన్, బొడిగె నగేష్, బుర్కల సైదులు, రావుల రవి, పగిళ్ల స్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచాలి

- ఎంజియూ వీసీ ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ అంజిరెడ్డి వినతి
- సెల్‌ఫోన్ల వినియోగంతో ఒక్క వాక్యం కూడా తప్పుల్లేకుండా రాయలేకపోతున్నారు..
- నాగార్జున ప్రభుత్వ కళాశాలలో జరిగిన అకాడమిక్ కౌన్సిల్ సమావేశానికి హాజరు

**నల్గొండ నవభూమి:-**ఉన్నత విద్యా రంగంలో నాణ్యతా ప్రమాణాలను పెంచాలని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ జి. అంజిరెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలో గల నాగార్జున ప్రభుత్వ కళాశాలలో జరిగిన అకాడమిక్ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు అతిగా సెల్ ఫోన్లు వినియోగిస్తూ తమ భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారన్నారు. తప్పులు లేకుండా, భావం చెడకుండా ఒక వాక్యం రాయలేని వారే ఎక్కువగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచ డానికి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. మూల్యాంకనం కూడా తగు రీతిలో చేపడితేనే విద్యార్థి క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతా డని అన్నారు. వర్సిటీ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ డా.రేఖ మాట్లాడుతూ ఆడ్ ఆన్ కోర్సుల్లో భాగంగా కృత్రిమ మేధను చేర్చాలని సూచించారు. విశ్రాంత ఆచార్యులు డా. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడా తరగతి గదుల్లో సెల్ ఫోన్ వినియోగించవద్దని సూచించారు.

ఈ సందర్భంగా ఆయనకు పాఠాలు చెప్పిన జియాలజీ గురువు డా.వీరయ్య పేరు మీద ప్రతి ఏటా బంగారు పతకాన్నిఇవ్వన్నున్నట్లు ప్రకటించారు.

అలాగే మరో రెండు బంగారు పతకాలను అందజేసేందుకు ముందుకు వచ్చిన డా.అంతటి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి లను ఆయన అభినందిచారు.పారిశ్రామికవేత్త శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలకు కంప్యూటర్ల అందజేతకు కృషి చేస్తానని తెలిపారు. 2025-2026 విద్యా సంవత్సర%శీ%లో అమలయ్యే పలు కీలక నిర్ణయాలను తీసుకున్న ఈ సమావేశంలో అకాడమిక్ కౌన్సిల్ చైర్మన్, కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. పరంగి రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. అంతటి శ్రీనివాస్, పరీక్షల నియంత్రాణాధికారి బత్తిని నాగరాజు, ఐక్యుఎసి కో ఆర్డినేటర్ డా. ప్రసన్న కుమార్, అధ్యాపకులు డా. ముని స్వామి, డా. భట్టు కిరీటం, డా. వెల్దండి శ్రీధర్, అనిల్ బొజ్జ, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కోటయ్య, జ్యోత్స్న, శివరాణి, సావిత్రి, విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

